www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH SOCIAL STUDIES MODEL PAPER

## PAPER – II (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచన: కింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **4 × 1 = 4**

**1.** రెండో ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా జపాన్‌లోని ఏ నగరాలపై అణుబాంబులు వేసింది?

**2.** 'సైనికవాదం' అని దేన్ని అంటారు?

**3.** తీవ్రమాంద్యంపై 'జె.ఎమ్. కీన్స్' ఏమని వాదించాడు?

**4.** కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు జవాబు రాయండి.




ప్ర. జపాన్ నియంత్రణలో లేని రెండు దేశాలను, నియంత్రణలో ఉన్న రెండు దేశాలను పేర్కొనండి.

### సెక్షన్ – II

సూచన: కింది అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 2 = 10**

**5.** రెండో ప్రపంచ యుద్ధానికి వర్సయిల్స్ ఒప్పందం ఎంతవరకు కారణమైందో వివరించండి.

**6.** ఈ మధ్యకాలంలో భారత్, చైనాల సరిహద్దు ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఎందుకు?

www.eenadupratibha.net

**7.** మూడో ప్రపంచయుద్ధం సంభవిస్తే పరిణామాలు ఎలా ఉంటాయి?

**8.** కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యాంగ ప్రకటన | నవంబరు 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సెలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబరు 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండో ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబరు 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

i) యూదులపై సామూహిక హత్యాకాండ ఎందుకు జరిగింది?

ii) యు.ఎస్.ఎస్.ఆర్. ను విశదీకరించండి.

**9.** కింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.




i) పై గ్రాఫ్ ఏం తెలియజేస్తుంది?

ii) 1900 – 1999లలో యుద్ధమరణాలు ఎందుకు ఎక్కువగా జరిగాయి?

## సెక్షన్ – III

**సూచనలు: i) కింది వాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**ii) ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.** **4 × 4 = 16**

**10.** రెండు ప్రపంచ యుద్ధాలు ఎలా మొదలయ్యాయి? ఇవి జరగడానికి గల దీర్ఘకాల కారణాలేమిటి?

**(లేదా)**

లెనిన్, స్టాలిన్ రష్యాలో ఏయే మార్పులు తీసుకొచ్చారు?

**11.** యుద్ధాలను నివారించి, శాంతిని నెలకొల్పే నినాదాలు రాయండి.

**(లేదా)**

పిల్లలను పెంచే శ్రమ, బాధలు మహిళలకే పరిమితమా? అన్నివిషయాల్లో స్త్రీ, పురుషులు సమానంగా భాగస్వాములు అవుతారని మీరు అనుకుంటున్నారా?

**12.** 1917, మార్చి 8న 'సెయింట్ పీటర్స్‌బర్గ్' నగరంలో పదివేల మంది మహిళలు నిరసన ఊరేగింపు చేపట్టి 'రొట్టె, శాంతి' కావాలని కోరారు. ఈ నిరసనలో మహిళలతో పాటు కార్మికులు కూడా చేరారు.

ప్ర. మహిళలు, కార్మికులు నిరసన చేపట్టడం ఎంతవరకు సమంజసం? వ్యాఖ్యానించండి.

**(లేదా)**

ఎరిక్ హాబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని 'తీవ్రసంచలనాల యుగం'గా పేర్కొన్నాడు. దీన్ని సమర్థిస్తూ వివరించండి.

**13.** మీకిచ్చిన ప్రపంచ పటంలో కిందివాటిని గుర్తించండి.



a) అక్ష/కేంద్ర రాజ్యాల నాలుగు కూటమిలోని దేశాలను గుర్తించండి.

**(లేదా)**

b) 1. అమెరికా సంయుక్త రాష్ట్రాలు
2. బ్రెజిల్
3. పోలెండ్
4. ఈజిప్టు

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | **PART – B** | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** ఆర్థిక మాంద్యం నుంచి తప్పించుకున్న దేశం.

A) అమెరికా B) రష్యా C) జర్మనీ D) బ్రిటన్

**15.** 1) నానాజాతి సమితి జర్మనీ, ఇటలీలను ఇతర దేశాలపై దండెత్తకుండా నివారించలేకపోయింది.

2) హిట్లర్ ఏర్పాటు చేసిన రహస్య పోలీసు బృందం పేరు గెస్టాపో.

3) జర్మనీలో నియంతృత్వం 'ఎటాకింగ్ యాక్ట్' ద్వారా ఏర్పడింది.

పై వాటిల్లో సరైన వాటిని గుర్తించండి.

A) 1, 3 సరైనవి B) 2, 3 సరైనవి

C) 1, 2, 3 సరైనవి D) 1, 2 సరైనవి

**16.** రెండో ప్రపంచయుద్ధ నీడలో జర్మనీ మానవమారణ హోమంలో ప్రాణాలు కోల్పోయిన వారు

A) యూదులు B) జిప్సీలు C) పోలిష్ పౌరులు D) అందరూ

**17.** జతపరచండి.

1) బ్రిటిష్ మహిళలకు ఓటు హక్కు లభించిన సంవత్సరం ఎ) 1917

2) రష్యా విప్లవం బి) 1922

3) ఐక్యరాజ్య సమితి ఏర్పాటు సి) 1918

4) రష్యా యు.ఎస్.ఎస్.ఆర్. గా మారింది డి) 1945

A) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి B) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

C) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ D) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

**18.** రష్యాలో బోల్షివిక్ ప్రభుత్వానికి సంబంధించింది.

A) పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించడం. B) రాచరిక వాదులను ప్రోత్సహించడం.

C) బ్యాంకుల జాతీయాకరణ – భూ పంపిణీ. D) అన్నీ

**19.** 'యానిమల్ ఫాం' అనే ప్రఖ్యాత వ్యంగ్య నవల రచయిత ఎవరు?

A) జె.ఎమ్. కీన్స్ B) జార్జ్ ఆర్వెల్ C) హిట్లర్ D) స్టాలిన్

**20.** 'తీవ్ర ఆర్థిక మాంద్యం' ఫలితం

A) ప్రజలు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులయ్యారు.

B) కర్మాగారాలు మూతపడ్డాయి.

C) A, B

D) ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది.

**21.** రెండు ప్రపంచ యుద్ధాల మధ్య వ్యవధి ఎన్ని సంవత్సరాలు?

A) 21 B) 20 C) 22 D) 19

**22.** రెండో ప్రపంచ యుద్ధానికి ప్రధానంగా కారణమైన దేశం ఏది?

A) ఇటలీ B) జపాన్ C) జర్మనీ D) ఆస్ట్రియా

www.eenadupratibha.net

**23.** ఐక్యరాజ్య సమితి ఏ సిద్ధాంతం ఆధారంగా ఏర్పడింది?

A) శాంతిని నెలకొల్పడం, మానవ హక్కులను కాపాడటం.

B) అంతర్జాతీయ చట్టాలను గౌరవించడం.

C) సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం.

D) అన్నీ

**24.** కిందివారిలో నియంతలుగా పేరు పొందినవారు?

A) హిట్లర్, ముస్సోలినీ

B) హిట్లర్, జార్‌నికోలస్ – II

C) ముస్సోలినీ, జార్‌నికోలస్ – II

D) అందరూ

**25.** తొలి రష్యన్ విప్లవానికి మరో పేరు

A) అక్టోబరు విప్లవం

B) మార్చి విప్లవం

C) రక్తసిక్తమైన విప్లవం

D) ఏదీకాదు

**26.** హిట్లర్ అద్భుతమైన

A) వక్త B) రచయిత C) వ్యక్తి D) ఏదీకాదు

**27.** కిందివాటిలో సరికానిది.

A) ముస్సోలినీ – ఫాసిజం

B) స్టాలిన్ – డెమోక్రటిక్

C) హిట్లర్ – నాజీజం

D) లెనిన్ – బోల్షివిక్

★ కింది గ్రాఫ్‌ను పరిశీలించి **28, 29, 30, 31** ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.

**ఆయుధ పోటీ**



**28.** పై గ్రాఫ్ తెలియజేస్తున్న విషయం ఏమిటి?

A) శాంతిని B) దేశాల మధ్య జరుగుతున్న వ్యాపారాన్ని

C) యుద్ధ భయాన్ని D) స్నేహం కోరడాన్ని

**29.** 1880 – 1914 మధ్య సైనిక ఖర్చు చేసిన దేశాలు ఏవి?

A) జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీ B) బ్రిటన్, రష్యా

C) ఇటలీ, ఫ్రాన్స్ D) అన్నీ

**30.** ఆయుధ పోటీ వల్ల కలిగే ఫలితం

A) దేశాల మధ్య వైషమ్యాలు పెరుగుతాయి. B) సైనిక ఖర్చు పెరుగుతుంది.

C) A, B D) ఏదీకాదు

**31.** ఏ సంవత్సరాల మధ్య ఆయుధ పోటీ బాగా పెరిగింది?

A) 1910 – 1914 B) 1900 – 1910 C) 1880 – 1890 D) 1890 – 1900

★ **కింది ప్రపంచ పటాన్ని పరిశీలించి 32, 33 ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.**




**32.** 'A' గుర్తుతో సూచించిన నగరం ఏది?

A) మెక్సికో B) శాన్‌ఫ్రాన్సిస్కో C) చికాగో D) న్యూయార్క్

**33.** 'B' గుర్తుతో సూచించిన దేశం ఏది?

A) చైనా B) రష్యా C) మంగోలియా D) ఉత్తర కొరియా

# జవాబులు

## పార్టు - A

### సెక్షన్ - I

**1. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికా జపాన్‌లోని ఏ నగరాలపై అణుబాంబులు వేసింది?**

జ: రెండో ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికా జపాన్‌లోని నాగసాకి, హిరోషిమాలపై అణుబాంబులు వేసింది.

**2. 'సైనికవాదం' అని దేన్నంటారు?**

జ: భద్రతకు సైనిక శక్తి మంచి మార్గమని, సమస్యల పరిష్కారానికి యుద్ధమే సరైన విధానమని నమ్మడాన్ని 'సైనికవాదం' అంటారు.

**3. తీవ్ర మాంద్యంపై 'జె.ఎమ్. కీన్స్' ఏమని వాదించాడు?**

జ: ఆర్థిక పరిస్థితి మందగించి గిరాకీ క్షీణిస్తున్నప్పుడు ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి ఉపాధిని కల్పించాలని, దీని వల్ల ప్రజలకు ఆదాయం సమకూరి మార్కెట్‌లో వస్తువులకు గిరాకీ ఏర్పడుతుందని కీన్స్ వాదించాడు.

**4. జపాన్ నియంత్రణలో లేని రెండు దేశాలను, నియంత్రణలో ఉన్న రెండు దేశాలను పేర్కొనండి.**




జ: ★ జపాన్ నియంత్రణలో లేని దేశాలు ఇండియా, నేపాల్.

★ జపాన్ నియంత్రణలో ఉన్న దేశాలు కొరియా, థాయిలాండ్.

### సెక్షన్ - II

**5. రెండో ప్రపంచ యుద్ధానికి వర్సయిల్స్ ఒప్పందం ఎంతవరకు కారణమైందో వివరించండి.**

జ: వర్సయిల్స్ ఒప్పందం మిత్ర రాజ్యాలకు, జర్మనీకి మధ్య 1919లో జరిగింది.

***రెండో ప్రపంచ యుద్ధానికి దోహదం చేసిన వర్సయిల్స్ సంధి షరతులు:***

✦ యుద్ధంలో ఓడిపోయిన జర్మనీని సమావేశానికి ఆహ్వానించకపోవడం వల్ల ఒప్పందంలో తమ ప్రమేయం లేదని, దాన్ని తమపై రుద్దారని జర్మనీ భావించి ఒప్పందాన్ని గౌరవించలేదు.

✦ ఈ ఒప్పందంలో భాగంగా జర్మనీ వలసలను వెనక్కి తీసుకోవడానికి భౌగోళిక పరిమితులు విధించడం; సైన్యంలో కోత, పెద్ద మొత్తంలో యుద్ధ నష్టపరిహారం లాంటి చర్యల ద్వారా జర్మనీని బలహీనపరిచారు.

✦ ఈ షరతుల వల్ల జర్మనీ ప్రతీకార భావం పెరిగి, తిరిగి తన ప్రాంతాలను ఆక్రమించుకోవడం, యూరప్ మీద ఆధిపత్యం స్థాపించడం ఆ దేశ లక్ష్యంగా మారింది.

✦ ఫలితంగా 1939, సెప్టెంబరు 1న హిట్లర్ పోలెండ్‌పై దాడి చేయడంతో అది రెండో ప్రపంచ యుద్ధానికి కారణమైంది.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

**6. ఈ మధ్యకాలంలో భారత్, చైనా సరిహద్దు ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఎందువల్ల?**

జ: భారత్, భూటాన్, చైనా మధ్య గల సరిహద్దు ప్రాంతం (ట్రై జంక్షన్)లో 'డోక్లామ్ పీఠభూమి' ఉంది.

✦ ఈ ప్రాంతాన్ని భూటాన్‌వారు 'డోక్లామ్' అని పిలుస్తుంటే, చైనా 'డాంగ్ లాంగ్'గా వ్యవహరిస్తోంది.

✦ డోక్లామ్ భూటాన్‌కు చెందిన ప్రాంతం.

✦ తాజాగా ఈ పీఠభూమిలో రహదారి నిర్మాణానికి చైనా అక్రమంగా ముందుకు వచ్చింది.

✦ చిరకాలంగా భూటాన్‌తో రక్షణ ఒప్పందం నెరపుతున్న భారత్ చైనా ఆక్రమణ వాదాన్ని గట్టిగా ప్రశ్నించి నిలువరించింది.

✦ భారత్, చైనా సరిహద్దు ప్రాంతంలో సైన్యాలను మోహరించాయి. అందువల్ల ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది.

**7. మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే పరిణామాలు ఎలా ఉంటాయి?**

జ: మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే జరిగే నష్టం మేధావుల అంచనాలకు కూడా అందనిది.

**మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే పరిణామాలు కింది విధంగా ఉంటాయి**

✦ రెండు ప్రపంచ యుద్ధాల వల్ల మరణించిన వారి కంటే ఎన్నో రెట్ల ఎక్కువ జనాభా మరణించవచ్చు. గాయపడవచ్చు.

✦ విపరీతమైన ఆస్తినష్టం జరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుంది.

✦ అణుబాంబులు, రసాయనిక ఆయుధాలను ఉపయోగించడం వల్ల భూ ఉపరితలం చాలా వరకు నిస్సారమవుతుంది.

✦ ఆల్‌బర్ట్ ఐన్‌స్టీన్ చెప్పినట్లు మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే మానవ జాతి చాలా వరకు తుడిచి పెట్టుకుపోతుంది. నాలుగో ప్రపంచ యుద్ధంలో కొట్టుకోవడానికి రాళ్లు, కర్రలు మిగులుతాయి.

✦ కొన్ని దేశాలు కనుమరుగవుతాయి.

**8. కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యాంగ ప్రకటన | నవంబరు 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సెలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబరు 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండో ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబరు 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

**i)** యూదులపై సామూహిక హత్యాకాండ ఎందుకు జరిగింది?

**ii)** యు.ఎస్.ఎస్.ఆర్. ను విశదీకరించండి.

www.eenadupratibha.net

జ: **(i)** రెండో ప్రపంచ యుద్ధం కొనసాగుతున్న కాలంలో నాజీ ప్రభుత్వం జర్మని జాతి ఆధిపత్యాన్ని నిర్మించడానికి యూదులపై సామూహిక హత్యాకాండ జరిపింది.

**(ii)** 'సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల సమాఖ్య' (యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్స్).

**9.** **కింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.**




**i) పై గ్రాఫ్ ఏం తెలియజేస్తుంది?**

**ii) 1900 – 1999లలో యుద్ధమరణాలు ఎందుకు ఎక్కువగా జరిగాయి?**

జ: **i)** ప్రతి శతాబ్దానికి యుద్ధాల వల్ల ఆ శతాబ్ద జనాభాలో ప్రతి వెయ్యిమందిలో ఎంతమంది చనిపోయారో పై గ్రాఫ్ మనకు తెలియజేస్తుంది.

**ii)** 1900 – 1999లలో రెండు ప్రపంచ యుద్ధాలు జరగడం వల్ల యుద్ధ మరణాలు ఎక్కువగా ఉన్నాయి.

## సెక్షన్ – III

**10.** **రెండు ప్రపంచ యుద్ధాలు ఎలా మొదలయ్యాయి? ఇవి జరగడానికి గల దీర్ఘకాల కారణాలేవి?**

జ: ఆధిపత్య పోరు, వలస ప్రాంతాల కోసం పోటీ, జాత్యహంకారం, సమస్య పరిష్కారానికి యుద్ధమే సరైన విధానమని నమ్మడం, ఇతర దేశాలపై పెత్తనం చలాయించాలనే కాంక్ష లాంటివి రెండు ప్రపంచ యుద్ధాలకు కారణాలయ్యాయి.

***మొదటి ప్రపంచ యుద్ధం ఇలా మొదలైంది***

✦ ఈ యుద్ధానికి తక్షణ కారణం 1914, జూన్ 28న ఆస్ట్రియాకు చెందిన ఆర్చ్‌డ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్ ఒక సెర్బియన్ ఉన్మాది చేతిలో హత్యకు గురికావడం.

✦ దీంతో సెర్బియాపై ఆస్ట్రియా యుద్ధం ప్రకటించింది.

✦ సెర్బియా తన కూటమిలో ఉండటం వల్ల బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా దానికి మద్దతుగా నిలిచాయి.

✦ మరోవైపు ఆస్ట్రియా పక్షాన ఉన్న జర్మనీ, ఇటలీ యుద్ధంలో చేరాయి.

✦ దీంతో మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది.

***రెండో ప్రపంచ యుద్ధం***

✦ 1939, సెప్టెంబరు 1న డాంజింగ్ రేవును జర్మనీకి అప్పగించడానికి పోలెండ్ నిరాకరించింది. ఇదే ఈ యుద్ధానికి తక్షణ కారణం.

✦ వెంటనే పోలెండ్‌లోనికి జర్మనీ యుద్ధ ట్యాంకులు, హిట్లర్ సేనలు దండెత్తాయి.

✦ పోలెండ్‌కు బ్రిటన్‌తో సైనిక ఒప్పందం ఉండటంతో పోలెండ్ పక్షాన బ్రిటన్ యుద్ధంలో చేరింది.

✦ రెండో రోజు ఫ్రాన్స్ కూడా యుద్ధంలో చేరడంతో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది.

*దీర్ఘకాలిక కారణాలు*

✦ మొదటి ప్రపంచ యుద్ధానికి 19వ శతాబ్దం నుంచే రంగం సిద్ధమయ్యింది.

✦ దురహంకారపూరిత జాతీయవాదం, సామ్రాజ్యవాదం, సైనికవాదం, రహస్య ఒప్పందాలు మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసిన ప్రధానమైన దీర్ఘకాలిక కారణాలు.

✦ వీటితో పాటు వర్సయిల్స్ ఒప్పందం – షరతుల తీవ్రత, నానాజాతి సమితి వైఫల్యం, ప్రతీకార పెత్తందారీతనం; జర్మనీ సవాలు, సామ్యవాద రష్యా పట్ల భయాలు లాంటి ప్రత్యేక అంశాలు రెండో ప్రపంచ యుద్ధం జరగడానికి దీర్ఘకాలిక కారణాలయ్యాయి.

**(లేదా)**

ప్ర: **లెనిన్, స్టాలిన్ రష్యాలో ఏయే మార్పులు తీసుకొచ్చారు?**

జ: లెనిన్, స్టాలిన్ రష్యాలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారు.

**లెనిన్:** కమ్యూనిస్టు రష్యా స్థాపకుడు, నిర్మాత అయిన లెనిన్ అసలు పేరు 'వ్లాదిమిర్ ఇల్లిచ్ ఉల్లియనోవ్'. లెనిన్‌ను అతడి కలం పేరైన యన్ లెనిన్‌తో పిలిచేవారు. బోల్షివిక్‌లకు లెనిన్ (1870 – 1924) నాయకత్వం వహించాడు.

**మార్పులు:** లెనిన్ భూమినంతటినీ జాతీయం చేసి దాన్ని రైతులందరికీ పంచి పెట్టాడు.

✦ ఇతడు ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రకారం కర్షకులు తాము ఉత్పత్తి చేసిన సరకులను తామే మార్కెట్‌లో అమ్ముకోవచ్చు.

✦ ధరలను నియంత్రించాడు.

✦ అన్ని కర్మాగారాలను, బ్యాంకులను జాతీయం చేశాడు.

✦ దేశీయ, విదేశీయ అప్పులను రెండిటినీ రద్దు చేశాడు.

**స్టాలిన్:** 1924లో లెనిన్ చనిపోయిన తర్వాత స్టాలిన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడయ్యాడు. ఇతడి నాయకత్వంలో రాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రధానమైన మార్పులు వచ్చాయి.

**మార్పులు:** ఎవరూ శాసించడానికి వీలు లేని అధికారంతో సోవియట్ రష్యాను బలమైన ఆర్థిక శక్తిగా మలిచాడు.

✦ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాడు. పంచవర్ష ప్రణాళికల ద్వారా రష్యాలో పారిశ్రామిక వృద్ధిని అనూహ్య రీతిలో సాధించాడు.

✦ పెద్ద కమతాల వ్యవసాయానికి మారాలన్న ఉద్దేశంతో 'ఉమ్మడి క్షేత్రాలు' ఏర్పాటు చేశాడు.

✦ నిరక్షరాస్యతను నిర్మూలించి, కమ్యూనిస్టు విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు.

**11. యుద్ధాలను నివారించి శాంతిని నెలకొల్పే నినాదాలు రాయండి.**

జ: 1. "దేశాల మధ్య తగువులాటలొద్దు – శాంతియుతంగా ఉంటేనే ముద్దు."

2. "కలసి మెలసి జీవిద్దాం – ప్రపంచ శాంతిని నెలకొల్పుదాం."

3. "కలసి ఉంటే కలదు సుఖం – తగవులాడుకుంటే తప్పదు ప్రళయం."

4. "ఆయుధ కర్మాగారాలను మూసేద్దాం – స్నేహ సందేశాలను పంపుకుందాం."

5. "అణుబాంబుల తయారీ వద్దు – ప్రపంచ ప్రజల సౌభాగ్యమే ముద్దు."

**(లేదా)**

ప్ర: **పిల్లలను పెంచే శ్రమ, బాధలు మహిళలకే పరిమితమా? అన్ని విషయాల్లో స్త్రీ, పురుషులు సమానంగా భాగస్వాములు కాగలరని మీరు అనుకుంటున్నారా?**

జ: పిల్లలను పెంచే శ్రమ, బాధలు మహిళలకే పరిమితం కాకూడదు. 'ఒక జాతిని కాపాడటంలో అన్నిటి కంటే స్థిరమైన అంశం మహిళలే' అన్న హిట్లర్ మాటల్లో అతిశయోక్తి లేదు. ఇది నిజం.

✦ సమాజంలో కుటుంబానికి గుర్తింపు తెచ్చేది స్త్రీ.

✦ మహిళ తన నిరంతర ఆత్మత్యాగంతో, నిరంతర వ్యధ, బాధలు ఉన్నా తన సంతానాన్ని అభివృద్ధి పథాన నడిపించడానికి కృషి చేస్తుంది.

✦ ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు నిరంతరం శ్రమజీవిగా బతుకుతుంది.

✦ భర్తకు చేదోడు వాదోడుగా ఉంటూ అన్ని విషయాల్లో పాలుపంచుకుంటున్నారు.

✦ పిల్లలను పెంచడమే కాకుండా వ్యవసాయ క్షేత్రాలు, కార్యాలయాలు, కర్మాగారాలు, చట్టసభలు, సైన్యంలోనూ మహిళలు పురుషులతో సమాన భాగస్వాములవుతున్నారు.

✦ పిల్లలను సన్మార్గంలో నడిపించడంలో ఇద్దరూ భాగస్వాములే.

✦ వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో పురుషులతోపాటు స్త్రీలు కూడా తమ వంతు కృషి చేస్తున్నారు.

✦ అన్ని విషయాల్లో స్త్రీ, పురుషులు ఇద్దరూ తమ మేధాశక్తితో సమానంగా పనిచేయగలరు.

కాబట్టి అన్ని విషయాల్లో స్త్రీ, పురుషులు సమాన భాగస్వాములు కాగలరని అనుకుంటున్నాను.

**12. 1917 మార్చి 8న 'సెయింట్ పీటర్స్‌బర్గ్' నగరంలో పదివేల మంది మహిళలు నిరసన ఊరేగింపు చేపట్టి 'రొట్టె – శాంతి' కావాలని కోరారు. ఈ నిరసనలో మహిళలతోపాటు కార్మికులు కూడా చేరారు.**

ప్ర: **మహిళలు, కార్మికులు నిరసన చేపట్టడం ఎంతవరకు సమంజసం? వ్యాఖ్యానించండి.**

జ: మొదటి ప్రపంచ యుద్ధం వల్ల రష్యా ఆర్థిక పరిస్థితి పూర్తిగా చిన్నాభిన్నమైంది. ఈ యుద్ధానికి ముందు ప్రపంచంలో కెల్లా అతి పెద్ద సైన్యం రష్యాకు ఉండేది. అయితే 1917 నాటికి 20 లక్షల సైనికులు, పౌరులు చనిపోయి మొదటి ప్రపంచ యుద్ధంలో అత్యధిక ప్రాణనష్టం చవిచూసింది. యుద్ధ రంగానికి ఆహారాన్ని మళ్లించడం వల్ల పట్టణాల్లో కొరత ఏర్పడింది.

దీని కారణంగా 1917 మార్చి 8న సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో పదివేలమంది మహిళలు నిరసన ఊరేగింపు చేపట్టి 'రొట్టె – శాంతి' కావాలని కోరారు. వీరితోపాటు కార్మికులు కూడా చేరారు.

మహిళలు, కార్మికులు నిరసన చేపట్టడం సమంజసమే. వీరి కోరికలు గొంతెమ్మ కోర్కెలు కావు. కాలే కడుపు కోసం వారు నిరసన తెలియజేస్తున్నారు. యుద్ధాల వల్ల జరిగిన నష్టాన్ని గ్రహించి శాంతిని కోరుకున్నారు. రాజైనా, ప్రభుత్వమైనా తన ప్రజలకు కనీసం ఆహారం అందించ లేని పరిస్థితుల్లో నిరసన తెలియజేయడం సమంజసమే.

**(లేదా)**

ప్ర: **ఎరిక్ హాబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొన్నాడు. దీన్ని సమర్థిస్తూ వివరించండి.**

జ: ఎరిక్ హాబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు.

ఆ కాలంలో ఎప్పుడూ జరగని పరిణామాలు ఎన్నో సంభవించాయి.

✦ ప్రజల్లో ప్రజాస్వామిక ఆకాంక్షలు చిగురించసాగాయి.

✦ అంతటా అందరికీ అక్షరాస్యత స్థాయి, సగటు జీవిత కాలం అపారంగా పెరిగింది.

✦ సినిమా లాంటి కొత్త కళలు ఆవిర్భవించాయి.

✦ విజ్ఞానశాస్త్రం కొత్త శిఖరాలను అందుకుని పరమాణువు, జీవుల రహస్యాన్ని ఛేదించింది.

✦ ప్రపంచంలో సగం (జనాభా)గా ఉన్న మహిళలకు పాశ్చాత్య దేశాల్లో మొదటగా ఓటు హక్కును కల్పించారు.

✦ ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు స్వాతంత్ర్యం పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నాయి.

✦ ఉదారవాద ప్రజాస్వామ్యాలు, పెట్టుబడిదారీ ఆర్థిక విధాన నిర్మాణానికి ప్రయత్నాలు కొనసాగాయి.

✦ అయితే ఇదే సమయంలో తీవ్ర ఆర్థిక మాంద్యం సంభవించి ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది.

✦ రెండు ప్రపంచ యుద్ధాలు సంభవించి లక్షలాది మంది మరణించారు.

✦ 20వ శతాబ్దం ఎన్నో ఆశలు, ప్రయోగాలు, ప్రమాదకర పరిణామాల సమ్మేళనంగా మారింది. కాబట్టి ఇది తీవ్ర సంచలనాల యుగమే.

**13.** **a) అక్ష/కేంద్ర రాజ్యాల నాలుగు కూటమిలోని దేశాలను గుర్తించండి.**

జ:




www.eenadupratibha.net

(లేదా)

**b) 1.** అమెరికా సంయుక్త రాష్ట్రాలు

**2.** బ్రెజిల్

**3.** పోలెండ్

**4.** ఈజిప్టు

జ:




పార్టు – **B** జవాబులు

సెక్షన్ – **IV**

14-B; 15-D; 16-D; 17-A; 18-C; 19-B; 20-C; 21-A; 22-C; 23-D; 24-D; 25-B; 26-A; 27-B; 28-C; 29-D; 30-C; 31-A; 32-D; 33-A.

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**

www.eenadupratibha.net